మన్నెగూడెంను మండల కేంద్రం చేయాలని

మంత్రి కేటీఆర్‌కు వినతి

మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

మేడిపల్లి, అక్టోబర్ 24: భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామాన్ని మండలం చేయాలని హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మంగళవారం ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌరి భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ కిషన్, నాయకులు వడ్ల కొండ లక్ష్మీపతి, గంగారెడ్డి, కైరంకొండ గంగాధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.1.28 లక్షల నగదు పట్టివేత

తనిఖీల్లో పట్టుబడ్డ నగదును చూపిస్తున్న పోలీసులు

మెట్‌పల్లి, అక్టోబర్ 24 : మెట్‌పల్లి మండలం గండి హనుమాన్ ఆలయ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారిపై నిర్వహించిన తనిఖీల్లో రూ.1.28 లక్షల నగదును పోలీసులు మంగళవారం సాయంత్రం పట్టుకున్నారు. నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

లక్ష్మీనర్సింహారావును గెలిపించండి

ప్రచార కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వెంకటేశం

మేడిపల్లి, అక్టోబర్ 24: కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలిపించాలని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం అన్నారు. భీమారం మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 24: మండలకేంద్రలంలో గంగపుత్ర సంఘం నాయకులను ఎంపీటీసీ మకిలి దాస్ కలిసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దేశవేని కృష్ణ, నాయకులు తోపారపు అర్జున్, గడీల గంగాధర్, కుల సంఘ పెద్ద మనుషులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయాలకు భూమిపూజ

కథలాపూర్, అక్టోబర్ 24: పోతారం గ్రామంలో సోమవారం గ్రామ దేవతల ఆలయాల నిర్మాణ పనులకు శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. గ్రామంలోని శుక్రవారం అమ్మవారి ఆలయానికి, శ్రీ మహాలక్ష్మీ ఆలయానికి, ఐదు చేతుల పోచమ్మ, నల్లపోచమ్మ, సారాగమ్మ, బంగారుపోచమ్మ, తాతమ్మ ఆలయానికి భూమిపూజ చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మపురి జలేందర్, ఉప సర్పంచ్ పాలెపు లత, గణేశ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా పుణ్యతిథి వేడుకలు

కోరుట్ల: ఆలయంలో హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు

మారుతీనగర్: సాయిబాబా ఆలయంలో పల్లకీ సేవలో పాల్గొన్న డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, అక్టోబర్ 24: పట్టణంలోని సాయిరాం కాలనీలో గల సాయిబాబా ఆలయంలో మంగళవారం 105వ పుణ్యతిథి వేడుకలను ఆలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వేదపండితులు సాయినాథుడికి అభిషేకార్చనలు చేపట్టగా భక్తులు సాయినాథుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సరోజన దంపతులు సాయినాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సన్మానించారు. కాగా కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సాయినాథుడ్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు, చేసి పల్లకీ సేవలో పాల్గొనగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించారు. కాగా సంజయ్‌తో యువతీ యువకులు సెల్ఫీలు తీసుకొని రానున్న ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు సాయినాథుడ్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మహాజన్ నర్సింహులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 24: వెల్లుల్ల, జగ్గసాగర్, ఆత్మకూర్ గ్రామాల్లోని షిర్డీ సాయిబాబా ఆలయాల్లో సోమవారం పుణ్యతిథి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని సాయి ఆలయాల్లో ఉదయం అర్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం కాకడహారతి, పల్లకీసేవ జరిపారు. ఈ సందర్భంగా భక్తులు హాజరై

సంజయ్ కల్వకుంట్లతో సెల్ఫీ తీసుకుంటున్న విద్యార్థినులు

కోరుట్ల, మెట్‌పల్లిలో హాజరైన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు, కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల పూజలు

మొక్కులు చెల్లించుకోగా, నిర్వాహకులు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, అక్టోబర్ 24: పట్టణంలోని షిర్డీ సాయిబాబా భక్త సమాజం దేవాలయంలో మంగళవారం షిర్డీ సాయిబాబా 105వ పుణ్యతిథి వేడుకలను నేత్ర పర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కాగడహారతి, ఆలయ సంకీర్తన, అభిషేకం, పతకారోహణ, కలశాభిషేకం తదితర పూజలు ఘనంగా జరిపించారు. వేకువజామునుంచే భక్తులు బాబా దర్శనం కోసం ఆలయ ప్రాంగణంలో బారులుతీరారు. సాయి నామస్మరణతో ఆలయ పరిసరాలు పులకించిపోయాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా సాయిబాబాను దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సరోజన, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, అనిల్ దంపతులు, ప్రజా ప్రతినిధులు పుణ్యతిథి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిటీ సభ్యులు ఆలయ పక్షాన సంజయ్, ఎమ్మెల్యే దంపతులను, ప్రజాప్రతినిధులను శాలువా, పూలమాలతో సత్కరించారు. వేడుకల్లో భాగంగా చేపట్టిన సాయి పల్లకీ సేవలో భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాలు పంచుకున్నారు. భక్తుల సౌకర్యార్థం వివిధ యువజన సంఘాల నేతృత్వంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల పట్టణాలు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులు సాయిబాబాను దర్శించుకొన్నారు. ఇక్కడ సాయి రామ భక్త సమాజం అధ్యక్షుడు చిదురాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి వర్ధినేని పురుషోత్తంరావు, ఉపాధ్యక్షుడు చిలువేరి విద్యాసాగర్, సహాయ కార్యదర్శి పోతాని ప్రవీణ్ కుమార్, కోటగిరి నాగభూషణం, కోశాధికారి గజెల్లి లక్ష్మయ్య, సలహాదారులు డాక్టర్ అనూప్‌రావు, బండారి రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు నీలగిరి శంకర్‌రావు, నీలి కాశీనాథం, నీలగిరి సురేందర్‌రావు, ఎలిమెల రాంనారాయణ, సదుల ఇంద్రబాయి, ముక్క పరమేశ్వర్, కట్కూరి లింగయ్య, సంకు అశోక్, ఆడెపు ఆనంద్, ఏలేటి రాజారెడ్డి, గోడికె మధు, చిలివేరి మోహన్, కొత్త హనుమయ్య, డీఎం మోహన్, నల్ల శ్రీనివాస్, సత్యసాయి సేవా సమితి, భజన మండలి సభ్యులు, వలంటీర్లు ఉన్నారు.

కోరుట్ల రూరల్, అక్టోబర్ 24: కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన ఏకీన్‌పూర్ గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా పుణ్యతిథి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సాయినాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పలకీ సేవ నిర్వహించి పూజలు చేశారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ బద్ది సుజాత, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల: షిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ప్రశాంతంగా దసరా పండుగ

మెట్‌పల్లి, అక్టోబర్ 24: దసరా వేడుకలు సోమవారం మెట్‌పల్లి పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి. చెన్నకేశవనాథ స్వామి ఆలయం, ఓంకారేశ్వరస్వామి తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం చెన్నకేశవనాథస్వామి ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవమూర్తిని పల్లకీలో శోభాయాత్రగా మార్కెట్ యార్డులో జంబిగద్దె వరకు తీసుకెళ్లారు. అనంతరం అర్చకులు జంబిచెట్టుకు శమీ పూజ నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వేడుకల్లో పాల్గొని ప్రజలతో మమేకమై ఆత్మీయ ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా వేడుకల సందర్భంగా సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

కోరుట్ల, అక్టోబర్ 24: పట్టణవాసులు దసరా పండుగను ఆనందోత్సహల మధ్య ఘనంగా జరుపుకున్నారు. దుర్గా నవరాత్రోత్సవాల చివరి రోజును పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర, మహదేవస్వామి, అయ్యప్ప జ్ఞాన సరస్వతీ మాత, అష్టలక్ష్మీ, కోటి నవదుర్గా, త్రిశక్తీ ఆలయాల్లో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో శమీ పూజ చేశారు. అనంతరం రాత్రి దుర్గాదేవీ నిమజ్జన వేడుకల్లో భాగంగా బురుజు ప్రాంతంలో మహిషాసురమర్దనం చేశారు. అంతకుముందు శ్రీ వేంకటేశ్వరాలయంలో నాటిన జంబి వృక్షానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సరోజన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. జంబి ఆకును తండ్రి విద్యాసాగర్‌రావుకు అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. సంజయ్, ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. పట్టణ శివారు సంగెం

మెట్‌పల్లి: దసరా వేడుకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

రోడ్డులో జంబి కొట్టే కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు, అర్చకులు భీర్నంది లక్ష్మీ నర్సింహాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారులు విక్రమ్, నర్సయ్య తదితరులున్నారు.